కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 23 అక్టోబర్ 2025

## జోరు వర్షంలో కూడా ప్రజాదర్బార్‌లో మంత్రి

రాయచోటి అక్టోబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల కోసం జోరు వర్షాన్నికూడా లెక్కచేయకుండా బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల సమస్యలు, అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని పలువురూ కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్ఛమ్మలతో మంత్రి ని ఘనంగా సన్మానించారు.

## 23న సెలవు

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

రాయచోటి, అక్టోబర్ 22: ప్రభాతవార్త



జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో అక్టోబర్ 23వ తేది, గురువారం అన్నమయ్య జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలకు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా అన్నమయ్య జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలల కు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు అక్టోబర్ 23వ తేదీన ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

# పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### రోగుల పట్ల వైద్యులు,సిబ్బంది చిత్త శుద్ధితో పని చేయండి...

### ప్రభుత్వ వైద్యం పై ప్రజల్లో నమ్మకం పెంపొందించండి....

### ఆసుపత్రి అభివృద్ధి సంఘ సర్వసభ్య సమావేశంలో మంత్రి



రాయచోటి అక్టోబర్ 22 ప్రభాతవార్త

పేదప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు ఏపీ రవాణా,క్రీడలు,యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.అన్నమయ్య జిల్లా రాయచోటి వండపడకల ఏరియా ఆసుపత్రి లో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి సంఘ సర్వసభ్య సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలో రాబోయే రోజుల్లో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు చుట్టుపక్కల మండలాల నుంచి గ్రామాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు ఆసుపత్రికి రోగులకు అందిస్తున్న సేవలను,ఆసుపత్రిలో మోలిక వసతులు కల్పనకు కావాల్సి సహాయ సహకారాలను అందించాలని మంత్రి నీ కోరారు ఆసుపత్రి సూపరిండెంట్ డేవిడ్ సుకుమార్.అదే విధంగా ఆసుపత్రి ప్రాంగణంలో సెక్యూరిటీ తో పాటు శానిటేషన్,నీటి సమస్యతో పాటు డాక్టర్ల భద్రత కొరకు చర్యలు తీసుకోవాలని సీనియర్ వైద్యులు లక్ష్మీప్రసాద్ విజ్ఞప్తి చేశారు.గతంలో కంటే ప్రస్తుతం వైద్యం కోసం వచ్చే రోగులకు వైద్యులు,సిబ్బంది సమష్టి కృషితో నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నారని,ఇటీవలే మీ కృషితో మంజూరైన క్రిటికల్ కేర్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని చిన్న చిన్న సమస్యలు నెలకొన్నాయని వాటిని కూడా పరిష్కరించాలని మంత్రిని కోరారు కమిటీ సభ్యులు షేక్ మహమ్మద్.సానుకూలంగా స్పందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ ప్రతి సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.రోజుకు 1,000 కి పైగా ఓపీ లు జరుగుతుండడంతో వైద్యులు సిబ్బంది చిత్తశుద్ధితో పని చేస్తున్నారు అనేదానికి నిదర్శనమన్నారు. వైద్యం కోసం వచ్చే ప్రతి రోగికి కూడా మంచి మనస్సుతో వైద్యం అందించినప్పుడే మన ప్రాంతానికి మంచి పేరువస్తుందన్నారు. ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్నటువంటి లిఫ్ట్,ఆక్సిజన్,ఇతర వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించరు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండ భాస్కర్ రెడ్డి టిడిపి నాయకులు కోటిరెడ్డి రవీంద్రారెడ్డి బోనమల ఖాదరవల్లి వైద్యులు సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాతావరణ శాఖ హెచ్చరికలతో పాఠశాలలకు సెలవు

కడప అక్టోబర్ 22 ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు. వాతావరణ శాఖ హెచ్చరికలత వైయస్సార్ కడప జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలలకు 23వ తేదీ గురువారం నాడు పాఠశాలకు సెలవు ప్రకటించారు కడప జిల్లా కలెక్టర్ ఆదేశిల వరకు వై యస్ ఆర్ కడప జిల్లా యందలి పాఠశాలల ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉప విద్యాధికారులకు, మండల విద్యాశాఖాధికారులకు డిఇఓ ఆదేశాలు ఇచ్చారు అన్ని యాజమాన్యముల (ప్రభుత్వ/ ప్రైవేటు) పాఠశాలలకు మరియు అంగన్వాడి పాఠశాలలకు రేపు అనగా 23 వ తేదీ న సెలవు దినంగా ప్రకటించడం జరిగినది.

# క్షత్రియుల సత్తా చాటుదాం

### నవంబర్ 9న వనభోజనాలకు తరలి రావాలి

### రాజంపేట టీడీపీ అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు



క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

రాజంపేట,అక్టోబర్ 22 ప్రభాతవార్త

క్షత్రియులు సమైక్యంగా ఉంటే రాయలసీమలోనూ సత్తా చాటవచ్చని తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమ్మర్తి జగన్మోహన్రాజు అన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు శక్తిగా పని చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రాజంపేటలో నవంబర్ 9న జరిగే వనభోజనాలకు ప్రతి ఒక్క క్షత్రియుడు హాజరు కావాలనీ కోరారు. రాయలసీమలో నిర్ణయాత్మక శక్తిగా క్షత్రియులు వ్యవహరించాలని పిలుపునిచ్చారు.నాయకుని లక్షణాలు ప్రతి క్షత్రియుని డీఎన్ఎలో ఉందనీ పేర్కొన్నారు. క్షత్రియల డిఎన్ఏ లోనే పరిపాలించే లక్షణాలు ఉన్నాయని, ఐకమత్యంగా ముందుకు నడిస్తే కోస్తా జిల్లాలలో నిర్ణయాత్మక శక్తిగా ఎదిగినట్లు రాయలసీమలో కూడా క్షత్రియులు బలమైన శక్తిగా ఎదుగుతారన్నారు.ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో వనభోజనాల్లో పాల్గొని క్షత్రియుల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన కోరారు. రాష్ట్ర క్షత్రీయ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాపరాజు, రెడ్ బస్ అధినేత రాజ్ కుమార్ రాజు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండూరు శరత్ కుమార్ రాజు, నందలూరు మాజీ జడ్పిటిసి ఎల్లటూరి శివరామరాజు, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేత వై. సుబ్రహ్మణ్యం రాజు, ఇంకా పలువురు క్షత్రియ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ముంచెత్తిన వర్షం

### రైల్వే కోడూరులో 18 సెంటీమీటర్ల కుంభవృష్టి

### పరవళ్ళు తోక్కుతున్న చెయ్యేరు,పుల్లంగేరు, గుంజన

### మరలా కొట్టుకుపోయిన రైల్వే కోడూరు తాత్కాలిక వంతెన

### వరి,ఉద్యానవన పంటలకు నష్టం

### చెరువులను పరిశీలించిన సబ్ కలెక్టర్ భావన



గుండ్లూరు లో దెబ్బతిన్న వరి పంట



వైకోట మండలంలో గుండాలేరు ప్రవాహం



పరవళ్ళు తోక్కుతున్న పుల్లంగేరు



చెరువు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ భావన



రెడ్డివారిపల్లెలో తెగిపోయిన తాత్కాలిక వంతెన



పొంగి ప్రవహిస్తున్న గుంజన నది

రాజంపేట,అక్టోబర్ 22 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడం రాజంపేట, రైల్వే కోడూరు నియోజక వర్గాలను భారీ వర్షం ముంచెత్తింది. రాష్ట్రంలోని అత్యధికంగా రైల్వే కోడూరులో 178.4 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డు స్థాయిలో నమోదయింది. భారీ వర్షంతో రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లింది. రైల్వే కోడూరు మండలం రెడ్డివారిపల్లెలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెన కొట్టుకుపోయింది. పలు చెరువులు, వాగులు పొంగి పొర్లాయి. రైల్వే కోడూరు మండలం లో గుంజన నది పొంగి ప్రవహిస్తోంది. రాజంపేటలో చెయ్యేరు నది ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాలకు గుండ్లూరులోవరి పంటకు నష్టం వాటిల్లింది .రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె, చిట్వేలి, పెనగలూరు, రైల్వే కోడూరు, పుల్లంపేట మండలాల్లో భారీ వర్షాలకు అరటి తోటలలో మీరు నిలిచిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లింది. భారీ వర్షాలు నేపథ్యంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన పరిస్థితులను సమీక్షిస్తున్నారు. స్వయంగా రైల్వే కోడూరు మండలంలో పలు వాగులను, వంకలను, కొట్టుకుపోయిన వంతెనను ఆమె పరిశీలించారు. అన్నమయ్య జిల్లాలో ఓబులవారిపల్లి లో 90.6, చిట్వేలి 77.8 ,గాలివీడు 41.6 ,చిన్నమండెం 24.8 ,సంబేపల్లి 29.2 , సుండుపల్లె 36.8, రాయచోటి 47.6, లక్కిరెడ్డిపల్లి 49. 4 ,రాయచోటి 38.8 ,వీరబల్లె 33.8, నందలూరు 40.1 ,రాజంపేట 45.8, పెనగలూరు 32.2, మొలకలచెరువు 13.6, తంబళ్లపల్లె 18, పెద్దమండెం 12.4, గుర్రంకొండ 32.6, కలకడ 42.4, కంభం వారి పల్లె 52.6 పీలేరు 43.2, కలికిరి 37.6, వాల్మీకిపురం 20.2 ,కురబలకోట 10.2 ,బి కొత్తకోట 20 . 6 ,మదనపల్లె 20 . 6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

### అత్యవసర పరిస్థితులలో మాత్రమే

# ప్రయాణాలు చేయాలి....

### సహాయక చర్యలకు కంట్రోల్ రూమ్ (08561293006) ను సంప్రదించవచ్చు

### జిల్లా ప్రజలకు సూచించిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

రాయచోటి, అక్టోబర్ 22: ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లాలో మరియు దక్షిణాంధ్ర ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయవలసిందిగా జిల్లా ప్రజలకు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సూచించారు. బుధవారం సాయంత్రం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుండి హోం శాఖ మంత్రివర్యులు అనిత అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోం శాఖ మంత్రివర్యులు అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్, అగ్నిమాపక శాఖ, తదితర బలగాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా రహదారులు మరియు భవనాల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక మరియు విపత్తుల నిర్వహణ శాఖ తదితర శాఖల అధికారులకు భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. జిల్లాలో వాగులు వంకల దగ్గర ఉన్న రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రహదారులు మరియు భవనాలు శాఖ అధికారిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలని తగిన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయాలని సూచించారు. సహాయక చర్యలకు అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను (08561293006) సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

# అట్టహాసంగా ఎస్జీఎఫ్ఐ బద్వేలు డివిజన్ జట్ల ఎంపికలు

బద్వేల్ అర్బన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

పట్టణంలోని నారాయణమ్మ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజి, బిజవేముల వీరారెడ్డి విద్యాసంస్థలు క్రీడా ప్రాంగణం,ఇండోర్ స్టేడియంలలో బద్వేలు డివిజన్ లోని మైదుకూరు,బద్వేలు నియోజకవర్గాలలోని 12మండలాల అన్ని యాజమాన్యాల పాఠశాలల లోని 14,17 సంవత్సరముల లోపు బాలబాలికల కు డివిజన్ జట్లకు ఎంపికలు నిర్వహించారు. ఇంద్రభాకంగా వాలీబాల్, కబడ్డి, బ్యాడ్మింటన్, యోగా, చెస్ క్రీడాంశాల జట్ల ఎంపికలను పారదర్శకంగా నిర్వహించారు. ఈ పోటీల్లో 65 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, 850 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. మెగా డిఎస్సీ 2025 ద్వారా ఎంపికైన 12 మండలాలు బద్వేలు డివిజన్ లో విధులలో నూతనంగా చేరిన వారికి మేధా విద్యాసంస్థలు,డిఫెన్స్ అకాడెమి చైర్మెన్ నర్సింహులు, వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం నాయకులు కావేటి.రమేష్ యాదవ్ లు సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మండలం ఎం.ఇ.ఒ ప్రమీల, డివిజనల్ ఎస్జీఎఫ్ కోఆర్డినేటర్ ఓబయ్య, నిర్వాహక బాధ్యులు కావేటి. రమేష్ యాదవ్ బాలయ్య, సుబ్బారావు, వెంకటసుబ్బయ్య, జిలానీ బాషా, రామ్ నాయక్, గుర్రయ్య, కొండయ్య, వెంకట రమణ, జయరామ్ నాయక్, హసీనా, ప్రశాంతి, ఫాతిమా, ప్రతాప్, ఓబులేసు యాదవ్ లు మరియూ 65 మంది వ్యాయామ ఉపాధ్యాయులు. 850 మంది విద్యార్థులు పాల్గొన్నారు.





### టమోటా రైతుకు

# కన్నీరు మిగిల్చిన భారీ వర్షం

### - మచ్చ, గజ్జి కారణంగా టమోటాలు పారబోస్తున్న రైతులు

గాలివీడు, అక్టోబర్ 22(ప్రభాతవార్త):



గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు గాలివీడు మండలంలోని టమోటా రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. పంట చేతికొచ్చే వేళలో కురిసిన వర్షాల కారణంగా టమోటా పంటలకు తెగుళ్లు, మచ్చ, గజ్జి వ్యాధులు వ్యాపించడంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు. పట్టణంలోని చిలకలూరిపేటకు చెందిన టమోటా కౌలు రైతు రామాంజులునాయుడు రెండు ఎకరాలలో టమోటా పంట సాగు చేస్తూ ఎకరాకు రూ.4 లక్షలు చొప్పున మొత్తం రూ.8 లక్షలు ఖర్చు పెట్టాడు. అయితే పంటకోతకు సిద్దమయ్యే సమయంలో వర్షాల బీభత్సంతో పంట పూర్తిగా దెబ్బతింది. పండ్లపై నల్ల మచ్చలు, పగుల్లు, కుళ్లిపోవడం వంటి లక్షణాలు కనిపించడంతో మార్కెట్లో ఎవరూ కొనుగోలు చేయలేదని, దాంతో మొదటి కోతకు 70 కిరీట్లు, రెండవ కోత 150 కిరీట్లు చొప్పున గత రెండు రోజులుగా రోడ్డుపక్కన టమోటాలను పారబోయే పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేవారు. ఇదే పరిస్థితి మండలంలోని గొట్టివీడు, నూలివీడు, అరవీడు ఇతర గ్రామాల్లోనూ కనిపిస్తోంది. వెంటనే ప్రభుత్వం స్పందించి పంట నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :




ప్రొద్దుటూరులోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపులో భాగంగా ఏడవ రోజు స్థానిక తాళమ్మాపురం గ్రామంలో బుధవారం బహిరంగ మలవిసర్జన నిర్మూలన కార్యక్రమంపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి బహిరంగ మలవిసర్జన చేయడంవల్ల వచ్చు అనారోగ్యం పరిస్థితుల గురించి చాలా చక్కగా వివరించారు. అలాగే మధ్యాహ్నం కళాశాల ప్రాంగణంలో ముగింపు సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ తరుణేంద్ర శేఖర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యను అభ్యసించడమే కాకుండా సామాజిక సేవా దృక్పథాన్ని పెంచుకున్నప్పుడే మంచి నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తమటం చంద్రశేఖర్ రెడ్డి,డైరెక్టర్ సుబ్బరాయుడు పాల్గొని స్పెషల్ క్యాంపును విజయవంతంగా ముగించిన వాలంటీర్స్ అందరికి సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేత్ర బంధం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయం

పీలేరు అక్టోబర్ 22 ప్రభాతవార్త:



పీలేరు నియోజకవర్గ, పరిసర ప్రాంతాల ప్రజలకు అనుకూలంగా డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి , ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపిన పార్టీ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం అధికార ప్రతినిధి, పీలేరు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోటపల్లి బాబురెడ్డి, ప్రముఖ నాయకులు పోలిశెట్టి సురేంద్ర పేర్కొన్నారు. పీలేరులో డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో రోగులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స చేయించుకోవడం కష్టంగా మారిందని దాంతో శాసనసభ్యులు కిషోర్‌కుమార్‌రెడ్డి ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పలుమార్లు ప్రభుత్వాన్ని విన్నవించి, అసెంబ్లీలో కూడా మాట్లాడటం జరిగిందని, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతోనే పీలేరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరగనుందని, పీలేరు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళుతున్న ఎమ్మెల్యేకు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, ఆస్పత్రి సిబ్బంది, ప్రజలు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు ఒక ప్రకటనలు తెలిపారు. అంతేకాకుండా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్‌ని కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.

## ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

ఎడ్యుకేషన్ అక్టోబర్ 22 ప్రభాతవార్త :



బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి సుశాంత్‌ని రక్త గాయాలు అయ్యేలా ప్లాస్టిక్ పైపుతో కొట్టిన తెలుగు ఉపాధ్యాయుడు నారాయణస్వామిని సస్పెండ్ చేయాలని కడప జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి, ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకన్న, పి.ఆర్.ఎస్.వై.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్, పి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఆర్.ఎమ్.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఎన్ రాజా, ఎస్.ఎఫ్.ఐ మాజీ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్, ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రయోజకులను చేయాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులను రక్తం వచ్చేలాగా కొట్టడం చాలా దారుణమన్నారు. విద్యార్థులపై దాడి చేసిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాల్సిన జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు మళ్ళీ మళ్ళీ జరుగుతున్నాయన్నారు. విద్యార్థిపై దాడి చేసిన ఉపాధ్యాయుడిని అందుకు సహకరించిన తోటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## మహిళ అదృశ్యం పెన్నానదిలో గాలింపు

సిద్దవటం అక్టోబర్ 22 ప్రభాతవార్త



సిద్ధవటం మండలం దేగనవాండ్లపల్లె గ్రామానికి చెందిన పెసల అమ్మనమ్మ (60) బుధవారం నుంచి అదృశ్యమవడంతో సమీప పెన్నానదిలో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఒంటిమిట్ట సీఐ బాబు తెలిపారు. సీఐ మాట్లాడుతూ మహిళ అదృశ్యమైనట్లు ఆమె బంధువులు సమాచారం ఇచ్చారన్నారు. ఈ మేరకు అదృశ్యమైన మహిళ భర్త కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందగా ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. మహిళ అదృశ్యంపై విచారణ చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

## సహకార గృహ నిర్మాణ సంఘంకు 8 నామినేషన్లు

మదనపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త



పట్టణంలోని మదనపల్లె సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్‌కు నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకునేందుకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. బుధవారం ఏడు పాలకవర్గ సభ్యులకు గాను ఎనిమిది నామినేషన్లు వచ్చినట్లు అసిస్టెంట్ రిజిస్టార్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

## అక్రమ లేఅవుట్లు వేసిన వారిపై చర్యలు తీసుకోండి

లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 22, ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లి చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమించుకొని వాటిని లేఅవుట్లుగా మార్చి కోట్ల రూపాయలకు విక్రయిస్తున్నారనీ అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని జై భీమ్ సేవా సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చంచర్ల ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం ఆక్రములకు గురైన భూములలో వెళ్లి పరిశీలించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ రెడ్డెన్నకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి గ్రామంలోని 217 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి కోటి రూపాయలకు విక్రయిస్తున్నారని రెవెన్యూ అధికారులు ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా దొరి చెరువు రోడ్ ప్రక్కన వున్న కొండను జెసిబిలతో తొవ్వేసి ఎకరాలు భూమిని తయారు చేసుకున్నారని అంతేగాకుండా లక్కిరెడ్డిపల్లి గ్రామంలో ఎక్కడ ప్రభుత్వ భూమి ఉన్న వాటిని ఆక్రమించుకొని లేఅవుట్లు వేసి విక్రయిస్తున్నారన్నారు. అంతే కాకుండా సర్వేనెంబర్ 921/1 పనులు రెడ్డివారిపల్లెకు చెందిన కొంతమంది వ్యక్తులు బుట్టను చనువు చేసి లేఔట్‌లు చేసి క్రీస్తు ఉన్నారన్నారు. ఈ భూముల పైన రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ భూములు నిక్కరించకుండా చూడాలన్నారు. రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోతే లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెబిఎస్ఎస్ అనమయ్య జిల్లా అధ్యక్షులు లక్కీ శశిధర్ జిల్లా నాయకులు గంగాధర్ అబ్బాస్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


డిప్యూటీ తాసిల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న చెంచర్ల ఆంజనేయులు

## సహాయ చర్యలకు కంట్రోల్ రూం ఏర్పాటు

సిద్దవటం అక్టోబర్ 22 ప్రభాతవార్త



తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 24వ తేదీ వరకు సహాయ చర్యలకు కంట్రోల్ రూమును ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో మండలంలో కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం కలుగకుండా ముందస్తు చర్యగా కంట్రోల్ రూమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంట్రోల్ రూము సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఇద్దరు సిబ్బంది పర్యవేక్షిస్తారన్నారు. అలాగే ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మరో ఇద్దరు సిబ్బంది పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఇలా తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 24 గంటలు పనిచేస్తుందని తాసిల్దార్ తెలిపారు.

## చెరువులను పరిశీలించిన ఎంపీడీవో.

చిట్వేలి,అక్టోబర్ 22, ప్రభాతవార్త:



భారీ వర్షాల నేపద్యంలో ఎంపీడీఓ శ్రీనివాసులు బుదవారం మండలంలోని ముఖ్య ప్రాంతాలలో పర్యటించారు. రాజంపేట రెవిన్యూ డివిజన్ పరిదిలో పెద్ద చెరువైన యల్లంరాజు చెరువును సందర్శించారు. మైలపల్లి రాచపల్లి అలుగువంక ఉదృతిని పరిశీలించారు. గుంజనేరు ప్రభావితమైన తుమ్మకొండ, నగిరిపాడు గ్రామ పంచాయితీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈనెల 25 వ తేది వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు ఆహార సంబంద ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులకు సూచనలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని కంట్రోల్ కేంద్రానికు తెలపాలన్నారు. యంత్రాలు, మనుషులు సిద్దంగా ఉండాలన్నారు. డిప్యూటి ఎంపీడీఓ రమణ, సీనియర్ సహాయకులు సుబ్బారాయుడు, కార్యదర్సులు హరికృష్ణ, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చారిత్రాత్మక పరిణామం

### మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి

పీలేరు అక్టోబర్ 22 ప్రభాతవార్త:



పీలేరు పట్టణంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం లభించడం పీలేరు ప్రజలకు ఎంతో సంతోషకరమైన మరియు చారిత్రాత్మక పరిణామమని పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కృషి ఫలితంగానే ఈ ప్రాజెక్టు మంజూరు సాధ్యమైందని పేర్కొన్నారు. నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా పీలేరు పట్టణంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చడం పట్ల మేమందరం ఆనందంగా ఉన్నాం. ఈ రోజు ఆ హామీ నిజం కావడం పీలేరు ప్రజలకు ఉపశమనం కలిగించే విషయం," అన్నారు. ఇంకా పురం రామ్మూర్తి మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఇలాంటి వైద్య సదుపాయం లేకపోవడంతో రోగులు తిరుపతి లేదా చిత్తూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్ళి ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ఈ సెంటర్ ప్రారంభం కావడం వల్ల పీలేరు నియోజకవర్గ ప్రజలకే కాకుండా, తిరుపతి జిల్లాలోని కొన్ని మండలాలకు, చిత్తూరు మరియు అన్నమయ్య జిల్లాలకు చెందిన రోగులకు కూడా మేలు కలుగుతుంది. ఇది వైద్య రంగంలో పీలేరు ప్రాంతానికి ఒక పెద్ద ముందడుగు," అని రామ్మూర్తి అన్నారు. శాసనసభ్యులకు కృషితో డయాలసిస్ కేంద్రం మంజూరు హర్షించదగ్గ విషయం పేద ప్రజలకు శుభ పరిణామం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి అన్నారు.

## వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పోరుమామిళ్ల రూరల్ అక్టోబర్ 22 ప్రభాతవార్త:

పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని కలసపాడు, కాసినయన,పోరుమామిళ్ళ మండలాల ప్రజలు వర్షాలకు జాగ్రత్తగా ఉండాలని బుధవారం ఒక ప్రకటనలో సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలకు పాడుబడిన భవనాల్లో ఉండరాదని సూచించారు. రైతులు పొలాల దగ్గర తడిచేతులతో తడి బట్టలతో విద్యుత్ ఆన్,ఆఫ్ చేయడం ప్రమాదకరమన్నారు. ఏవైనా వంకలు ,వాగులు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పర్యటనను విజయవంతం చేయండి




రాయచోటి అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి డివి రమణ 24వ తేదీన ఆయన పర్యటన ను విజయవంతం చేయాలని ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం 24వ తేదీ ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ఆయన భారీ ర్యాలీలో పాల్గొంటారని అనంతరం ఎన్జీవో హోం నందు ఏపీ ఎన్జీవోస్తో సమావేశం ఉంటుందన్నారు మీ సమావేశానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్ జిల్లా కార్యదర్శి పి నిత్య పూజయ్య కార్యదర్శి మహాదేవ జయచంద్ర బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు, కోశాధికారి దేవేంద్ర సహాధ్యక్షులు శివారెడ్డి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షునిగా పి.ఈశ్వరయ్య

దువ్వూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:




రాష్ట్రోపాధ్యాయ సంఘము మైదుకూరు రీజియన్ సమావేశం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ కళ్యాణ మండపం మైదుకూరు నందు జరిగినది. ఈ సమావేశంలో ఎస్టీయు దువ్వూరు మండల అధ్యక్షులుగా పి.ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శిగా పి.రవికుమార్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా టి.మురళీ కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఖైజర్, గౌరవ అధ్యక్షులుగా సి.వీరారెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా వెంకటేశ్వర బాబు, రామయ్య, నాగేంద్ర, నాగరాజు, రమేష్ బాబు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాషా, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగంగిరెడ్డి, రమణారెడ్డి, స్టేట్ కౌన్సిలర్ పాలకొండయ్య, రీజయన్ కన్వీనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎంపీడీవోగా టి సురేష్ బాబు

చిన్నమండెం అక్టోబర్ 22 ప్రభాత వార్త:



చిన్నమండెం మండలం ఇంచార్జ్ ఎంపీడీవోగా టి సురేష్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాయచోటి యు ఆర్ డి గా పనిచేస్తున్న ఆయన ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు పెన్షన్స్ ఇతర సమస్యలు ఉంటే తమ దృష్టికి సమాచారం తెలిపితే వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైఎస్సార్సీపీ కుట్రలు

### ఆర్.జె.వెంకటేష్, శ్రీరామ రామాంజనేయులు స్పష్టం

మదనపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త



కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైఎస్సార్సీపీ కుట్రలు పన్నుతోందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు. బుధవారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఇటీవల నెల్లూరు జిల్లా కందుకూరు వద్ద ఇద్దరు స్నేహితుల మధ్య ఆర్థిక లావాదేవీ విషయంలో రూ.3 లక్షలు తేడా వచ్చిందనే ఉద్దేశ్యంతో తిరుమల శెట్టి లక్ష్మయ్య నాయుడు, హరిశ్చంద్ర ప్రసాద్ కారుతో దారుణంగా హత్య చేశాడన్నారు. ఈ ఘటనకు వైసీపీ నాయకులు రాజకీయ రంగు పులుముతున్నారని,కులాల మధ్య కుంపట్లు పెట్టేందుకు ఎంపర్లాడుతున్నారు. ఘటనపై పోలీసులు సకాలంలో స్పందించి హత్య చేసిన హరిశ్చంద్ర ప్రసాద్, ఆయన తండ్రిని అరెస్టు చేశారు. కొంతమంది వైసిపి నాయకులు ఈ ఘటనను భూతద్దంలో చూపిస్తూ రాష్ట్రంలో రెండు కులాలు మధ్య (కాపు,కమ్మ) ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోందని సిఎం చంద్రబాబు నాయుడిపై రుద్దుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. వాస్తవానికి హరిశ్చంద్ర ప్రసాద్ యాదవ కులంలో వివాహం చేసుకున్నారని ఆయన కమ్మ సామాజిక వర్గానికి ప్రతినిధి కాదని, చనిపోయిన వ్యక్తి కాపు సామాజిక వర్గానికి ప్రతినిధి కాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఇందులోకి లాగి కాపు సామాజిక వర్గాన్ని కూటమి నుండి దూరం చేసేందుకు కుయుక్తులు చేస్తున్నారు. టిడిపి జనసేన కార్యకర్తలు ఐకమత్యంగానే ముందుకు సాగుతున్నారని,వైసిపి కుట్రలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వారి కుట్రలను తిప్పికొడతామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ కందుకూరులో జరిగిన ఘటన దురదృష్టకరమని,ఇటువంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. అయితే వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యలను రాజకీయాలకు ముడిపెట్టడం వైకాపా నాయకులకే చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి అన్వర్ బాషా,బాలప్పగారి రమణ,నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ రాజన్న,రామచంద్ర నాయుడు,విద్యాసాగర్,పిల్లి రవి,శివకృష్ణ,వంశీ,గంగాధర్ నాయుడు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం

పీలేరు అక్టోబర్ 22 ప్రభాతవార్త:



పీలేరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పీలేరు పట్టణ అధ్యక్షులు దలవాయి సురేష్ కుమార్‌రెడ్డి, అలియాస్ కంచి సూరి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ కర, సీనియర్ నాయకులు జయ చంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో విద్యుత్ సబ్ స్టేషన్‌లు, త్రాగునీరు, సాగునీరు ముఖ్యమంత్రి సహాయ నిధి పంచాయతీ కార్మికుల వేతనాలు, మరిన్ని సమస్యల గురించి అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. పీలేరులో డయాలసిస్ రోగులకు అందుబాటులోకి తీసుకువచ్చి మంజూరు చేయించడం అభినందనీయమన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో మరుగుదొడ్లు నిర్మించాలి

### బహుజన యువసేన నాయకులు ఫిర్యాదు

మదనపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త


కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, ట్రెజరీ కార్యాలయాల ఆవరణలో మరుగుదొడ్లు (టాయిలెట్లు) లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని నిర్మించాలని కోరుతూ బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ బుధవారం మదనపల్లి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు కనీస అవసరాలు తీర్చుకోవడానికి మరుగుదొడ్లు లేక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా టాయిలెట్ల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ, స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు. అధికారుల బాధ్యతారాహిత్యం కారణంగానే మరుగుదొడ్ల నిర్మాణం జరగడం లేదని ఆయన ఆరోపించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వెంటనే తహసిల్దార్, సబ్‌రిజిస్ట్రార్, ట్రెజరీ కార్యాలయాల వద్ద మరుగుదొడ్లు నిర్మించాలని, అధిక వసూళ్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పునీత్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలాని భాష, ఆది, వినయ్, శశి కుమార్, బ్రహ్మ, కర్ణ, నజీర్ భాష, మనీష్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు పటిష్టంగా ఉన్నాయి

### స్పష్టం చేసిన ఎమ్మెల్యే షాజహాన్ భాష

మదనపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త


చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

చీకలు బైలు చెరువుకు గండి పడిందన్న మాట అవాస్తమని, ఎగువ ప్రాంతంలో ఉన్న చెరువులు పటిష్టంగా ఉన్నాయని బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ భాష చెరువును పరిశీలించి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి గ్రామీణ మండలం చీకలి బైలు సమీపంలో ఉన్న వెంకటమ్మ చెరువు, కదిరమ్మ చెరువు, మేడిపల్లి చెరువులు పటిష్టంగా ఉన్నాయని కొందరు సోషల్ మీడియా వేదికగా చెరువులకు గండి పడ్డాయని పోస్టులు పెట్టడంతో ప్రజలు గందరగోళానికి గురి అయ్యే పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. పట్టణ ఎగువ ప్రాంతంలో ఉన్న కదిరమ్మ చెరువు, వెంకటమ్మ చెరువు, మేడిపల్లి చెరువులను ఎమ్మెల్యే నేడు ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు కట్టపై ట్రాక్టర్లతో స్థానిక సర్పంచ్ ప్రభాకర ఆధ్వర్యంలో మట్టిని తరలించి చెరువు కట్టలను ప్రతిష్ట చేసే కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కొంత మంది చెరువు గండి పడిందని అబద్దాలను ప్రచారం చేశారని. ప్రజలు గందరగోళానికి గురి కావాల్సిన పరిస్థితి లేదని,ఎగువ ఉన్న చెరువు కట్టలు పటిష్టంగా ఉన్నాయని, కూటమిపాలనలో సమృద్ధిగా వర్షాలు కురిచి చెరువులు నిండి దిగువ పరివాహక ప్రాంతంలోని రైతులు నీటి సమస్య లేకుండా పంటలు పండించుకునే అవకాశం ఉందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రాయల్ బాబు రాజేంద్రప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు డాన్స్ రెడ్డి, శంకర్ నాయుడు, శ్యామలమ్మ, టైగర్ సురేందర్ రెడ్డి, ఇక్బాల్, జెసిబి వేణు, మాజీ సర్పంచ్ రెడ్డప్ప, రాయచోటి శశి కుమార్, రాజేష్, శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, అయితే సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పికేయం ఉడా సెక్రెటరీగా పిఆర్ మనోహర్

మదనపల్లి అక్టోబర్22 ప్రభాతవార్త



మదనపల్లి మున్సపాలిటీలో మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మనోహర్‌కి 10 రోజుల క్రితం కమీషనర్ గ్రేడ్ కు ప్రమోట్ అయిన విషయం తెలిసిందే అయితే వారం రోజులుగా పోస్టింగ్ కోసం ఎదురు చూసిన మనోహర్ కు మదనపల్లి కేంద్రంగా ఏర్పాటు అయిన పీకేయం ఉడా సెక్రటరీగా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పి కే యం ఉడా సెక్రటరీగా నియమితులైన మనోహర్ కు తోటి ఉద్యోగులు బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

## అప్రమత్తంగా ఉండండి సురక్షితంగా ఉండండి

రామసముద్రం అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలో సీఐ సత్యనారాయణ పోలీస్ కార్యాలయాన్ని బుదవారం తనిఖీ చేశారు. మండలంలో రెండు రోజులుగా పడుతున్న వర్షాల గురించి ఎస్సై రమేష్ బాబుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఐతో ఎస్సై మండలంలో అక్కడక్కడ చెరువులు మరువలు పోతున్నాయని చెప్పారు. సీఐ వెంటనే ఎస్సై పోలీస్ సిబ్బందిని వెంట పెట్టుకొని ఎలావానెల్లూరు గ్రామపంచాయతీ కొత్తచెరువుకు బయలుదేరి మరువను పరిశీలించారు. అక్కడ కొందరు మరువలో ఉంటే వారిని హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ ఈతుపాన్ కారణంగా విద్యుత్ ప్రమాదాలు మరియు ఆరోగ్య సమస్యలు సంభవించే అవకాశం ఉందని. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ పోల్‌లు, వైర్లు, మోటార్లు, మీటర్లు తాకవద్దని దుస్తులు బయట ఆరేసేటప్పుడు, ఎలక్ట్రిక్ వైర్లకు దగ్గరగా ఆరేయవద్దన్నారు. ముఖ్యంగా రైతులు పొలాల్లో పనిచేస్తున్నప్పుడు కరెంట్ వైర్లు నేల మీద పడి ఉన్నాయేమో చూసుకోవాలని వెంటనే కరెంట్ మోటార్ల స్టాటర్లు ముట్టుకోరాదన్నారు. నీటితో నిండిన ప్రదేశాల్లో విద్యుత్ లైన్లు ఉన్నాయేమో ముందుగా గమనించాలని చిన్నపిల్లలను, వృద్ధులను విద్యుత్ వైర్ల దగ్గరికి రానివ్వవద్దని అనుమానాస్పదంగా ఎక్కడైనా వైరు కిందపడితే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం తెలియజేయాలన్నారు. నీరు తాకిన స్విచ్‌లు లేదా మోటార్లను తక్షణం ఆన్ చేయరాదన్నారు. చెరువులు,వాగుల దగ్గరికి వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యం గా చిన్నపిల్లలు వృద్ధులతో జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా సీఐ సత్యనారాయణ, ఎస్సై రమేష్ బాబు, కిరణ్ కుమార్, సురేంద్ర యాదవ్ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలో అరికల మానేవారిపల్లె గ్రామ పంచాయతీలో డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ పర్యటించారు. తుపాన్ కారణంగా నిండిన చెరువులను పరిశీలించి పంచాయతీ సెక్రటరీలకు సూచనలు ఇవ్వండ జరిగింది.

## గొడవ జరిగిన స్థలాన్ని పరిశీలన

రామసముద్రం అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలం అరికల గ్రామ పంచాయతీ చిట్టెంవారిపల్లెలో గత వారం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఎస్సై రమేష్ బాబు బుధవారం ఘటనస్థలానికి చేరుకుని సంబంధిత వ్యక్తుల నుంచి సాక్షాలు, సంబంధిత వివరాలు సేకరించారు. ఎస్సై ఇరువురుతో మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ బాబు హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే మమ్మల్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు, హెడ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## బహుద ప్రాజెక్టును పరిశీలించిన ఎంపీడీవో

నిమ్మనపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త



నిమ్మనపల్లి మండలం ముస్తూరు వద్ద గల బహుదా ప్రాజెక్టును యంపిడివో, డిప్యూటీ యంపిడివో బుధవారం క్షేత్ర పరిశీలన చేస్తూ.. పరిసర ప్రాంతంలో ప్రజలు, రైతులు పశువుల కాపర్లు నీటి ప్రవాహం లోతట్టు భాగాన మరియు ప్రాజెక్టు నీటిలో గానీ వెళ్లరాదని.. యువత నీటిలో దిగి ఈత కొట్టుట చేయరాదని హెచ్చరిక జారీ చేయడమైనది. ఈ తనిఖీలో. భాగంగా యంపిడివో, డిప్యూటీ యంపిడివో, ఇంజనీరింగ్ సహాయకుడు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్‌ల దరఖాస్తు కు గడువు పొడిగింపు

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

రెడ్డి కులానికి చెంది ఇంటర్ ఆపై కొనసాగించే పేద, అర్హులైన విద్యార్థిని, విద్యార్థులకు శ్రీశైలం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ వారు అందజేసే స్కాలర్ షిప్‌ల కొరకు దరఖాస్తు గడువు ఈనెల 31 వరకు పొడగించామని శ్రీశైలం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వై.వి. కొండారెడ్డి, పి. సత్యనారాయణ రెడ్డి, బైరెడ్డి అంజనా రెడ్డి, బి. పిచ్చి రెడ్డి, టి. సురేంద్ర రెడ్డి, పి.వి. నరసింహ రెడ్డి, జి. చిన్న యల్లారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున అర్హత, ఆసక్తి కలిగి ఇంకా దరఖాస్తు చేసుకోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## విశ్రాంతి ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలి

మైదుకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

మైదుకూరు విశ్రాంతి ఉపాధ్యాయులకు స్థలం కేటాయించాలని అధ్యక్షులు పొలిమేర ఓబన్న, సెక్రటరీ ఏ.వి రమణయ్య, సుమారు 16 సంవత్సరాల నుండి ఇరు పార్టీకి చెందిన శాసనసభ్యులను మమ్మల్ని మభ్యపెట్టి స్థలము ఇవ్వలేదని ఆవేదన చెందుతున్నారు. గతంలో ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో రూములు కేటాయిస్తామని చెప్పి తర్వాత ఆ భవనాన్ని వేరే శాఖకు కేటాయించారు. సమావేశానికి స్థలము లేక చాలా ఇబ్బంది పడుతున్నామని విశ్రాంతి ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఏ. వెంకటసుబ్బన్న, పి సుబ్బరాయుడు, ఖాజా మోహన్ దిన్, తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చిట్వేలి,అక్టోబర్ 22,ప్రభాతవార్త:



భారీ వర్షాల నేపథ్యంలో చిట్వేలి గ్రామ పరిధిలోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మీడియా మిత్రులతో తాను మాట్లాడుతూ ఈ నెల 25 వరకు భారీ వర్షాలు ఉన్న కారణంగా గుంజున నది దగ్గరగా ఉన్న బ్రాహ్మణ వీధి,తోపు వీధి, పాత చిట్వేలి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మరి ముఖ్యంగా చిట్వేలి గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా, తమకు సమాచారం అందిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, సేవలు అందిస్తామని ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా ఆకాశ దీపోత్సవం

పెండ్లిమర్రి, అక్టోబరు 22, ప్రభాతవార్త:

మండలంలోని గంగనపల్లి గ్రామంలో వెలసిన పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం కార్తీక మాసం ఉత్సవాల సందర్భంగా ఉదయం ఆకాశ దీపోత్సవంతో ఘనంగా ప్రారంభించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.కృష్ణా నాయక్ మాట్లాడుతూ భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుగా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వృద్దులకు, చిన్న పిల్లల తల్లులకు, వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే దేవస్థానం తరుపున ఉచిత ప్రసాదం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మండలి స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకొని కార్తీక మాసం ఉత్సవాలపై విధి విధానాలను మండల స్థాయి అధికారులతో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శిరిగిరెడ్డి రాజారెడ్డి, దేవస్థాన అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సిపిఐ

పెనగలూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలో ఉండే సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి గానుగ పెంట ఆదినారాయణ మాట్లాడుతూ మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలని ప్రజలకు అందుబాటులో ఉండి కాపాడాలని వ్యక్తం చేస్తున్నారు. అటు గుంజన ఇటు చేయరు నదిలో ఉధృతంగా వరద తీవ్రతంగా ఉంది కనుక అధికారులు అటు పల్లంపాడు, ఎన్ఆర్పురం ప్రజలును వరదల నుండి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఈరి.లక్ష్మీనారాయణ, మండల కార్యవర్గ సభ్యుడు మండల రేవూరి. శంకరయ్య పాల్గొన్నారు.

## వైసీపీ ఎస్టి సెల్ కార్యవర్గ సభ్యులుగా గంగాధర్

ప్రొద్దుటూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేర వైయస్సార్ కడప జిల్లా వైసీపీ ఎస్టీ సెల్ కార్యవర్గ సభ్యులుగా ప్రొద్దుటూరు పట్టణం సుందరయ్య కాలనీకి చెందిన వనం చిన్న గంగాధర్‌ను నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తనను ఎస్టి సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నివాసానికి వెళ్లిన వనం చిన్న గంగాధర్ పూలమాలలతో ఆయనను ఘనంగా సత్కరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయక పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానంగా మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల వైసిపి బిసి సెల్ ఉపాధ్యక్షులు నల్ల దేశి జంగమయ్య యాదవ్, సుందరయ్య కాలనీ వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్లకు డ్యూటీ రోస్టర్లు మార్చాలి

మదనపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్స్ జూనియర్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కారం చేయాలని డ్యూటీ రోస్టర్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి మార్చాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్ లు డిమాండ్ చేశారు. బుధవారం జూనియర్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఆసుపత్రి సూపరింటెండెంట్,ఆర్. ఎం. ఓ,ఏఓ తో ఏఐటీయూసీ నాయకులు జూనియర్ అసిస్టెంట్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఒకటిన్నర సంవత్సరం కాలంగా డ్యూటీ రోస్టర్లు మార్చకపోవడంతో తోటి జూనియర్ అసిస్టెంట్ సాయి ప్రసాద్, లోకేశ్వర పరిపాలన విషయంలో అజమాయిషీ చేస్తున్నారని ఆరోపించారు. తోటీ మహిళా జూనియర్ అసిస్టెంట్‌పై దురుసుగా ప్రవర్తించిన విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నవంబర్ మొదటి నుంచి డ్యూటీ రోస్టర్ మారుస్తామని అధికారులు చెప్పిన హామీ ప్రకారం అమలు చేయాలని కోరారు. తోటి మహిళా జూనియర్ అసిస్టెంట్ కు డ్యూటీ విషయంలో భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గజపతి, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## ఆధార్ కేంద్రం సేవలను వినియోగించుకోండి

ముద్దనూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:



మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సచివాలయం 2, యామవరం, ఉప్పలూరు గ్రామాలలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రం సేవలను మండల ప్రజలు సద్వినియోగపరచుకోవాలని బుధవారం ఎంపీడీవో రాధాకృష్ణవేణి ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డు లోని మార్పు చేర్పులను నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలలో సిబ్బంది ద్వారా మార్పు చేర్పులు నిర్వహించుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

## పిపిపి విధానంతో దూరం కానున్న వైద్యం

### రచ్చబండ కార్యక్రమంలో నిస్సార్ అహ్మద్

మదనపల్లె అక్టోబర్ 22 ప్రభాతవార్త



రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న నిసార్ అహ్మద్

పిపిపి విధానంలో పేద ప్రజలకు వైద్యం దూరం కానున్నదని రచ్చబండ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్ తెలిపారు. మదనపల్లె రూరల్ మండలంలోని బొమ్మన చెరువు పంచాయతీలోని భోగేటివారిపల్లి, మాలేపాడు పంచాయతీలో దేవలంపల్లిలో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించే కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార అహ్మద్ ఆధ్వర్యంలో బుధవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిసార అహ్మద్ మాట్లాడుతూ పేదలకు వైద్యం దూరం కానున్నదని తెలిపారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముద్రించిన పాంప్లెట్స్‌ను సంతకాల సేకరణ ఫారాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజనరీ పేరుతో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఉన్నత ఆశయానికి గండి కొడుతున్న కూటమి సర్కారు వైఖరికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి నిలదీస్తామని స్పష్టం చేశారు. ఇలా సేకరించిన కోటి సంతకాలను గవర్నర్‌కు అందజేస్తామని తెలిపారు. అక్టోబర్ 10 నుంచి నవంబర్ 22 వరకు గ్రామ వార్డు స్థాయిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రజానీకానికి క్షుణ్ణంగా వివరిస్తామని పేర్కొన్నారు. ప్రైవేట్ విధానంలో ప్రజలకు జరిగే అన్యాయాన్ని వివరించి చైతన్యపరచడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి జెడ్పిటిసి ఉదయ్ కుమార్, వెలుగు చంద్ర, దండు కరుణాకర్ రెడ్డి షేక్ ఇర్ఫాన్ గణేష్ మహేష్ ఆనందరెడ్డి మల్లికార్జున నరసింహులు చలపతి గంగూల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి సారించండి

తంబళ్లపల్లె అక్టోబర్ 21 ప్రభాతవార్త ః



మండలంలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించి సచివాలయాల పరిధిలోని సమస్యలపై పంచాయతీల వారీగా ఆరా తీశారు. హౌసింగ్ సమస్యలతో పాటు భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా సమస్యలు, తాగునీటి కాలుష్యం, పారిశుధ్యం, దోమల నివారణ, తదితర సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుజాత, మండలంలోని ఇం జనీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు వేళ ఆరోగ్య జాగ్రత్త పాటిద్దాం



అవగాహన కల్పిస్తున్న వైద్య అధికారులు

పీలేరు అక్టోబర్ 22 ప్రభాతవార్త:

కురుస్తున్న.. భారీ వర్షాల దృశ్య ఆరోగ్యంపై అధిక జాగ్రత్తలు పాటిద్దాం అని తలుపుల డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య సూచించారు. బుధవారం గాండ్లపల్లెలో "తుఫాను జాగ్రత్తలు" అంశముపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి కాలుష్యం వల్ల డయేరియా,వాంతులు,కామెర్లు, టైఫాయిడ్, మొదలగు వ్యాధులు బరినపడకుండా ఇల్లు వాటి పరిసరాలు శుభ్రతతో పాటు దోమలు వృద్ధి చెందకుండా లార్వా నియంత్రణ చర్యలు తీసుకోవాలని.ప్రత్యేకించి అధిక ప్రమాదం ఉన్న గర్భిణి స్త్రీలు మరియు చిన్నపిల్లల అత్యావసర పరిస్థితుల్లో 108 అంబులెన్సు సేవలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరుబయటి ఆహార పదార్థాలు తినకుండా ,ఇంటి తాజా ఆహారం తింటూ సురక్షిత నీరు, చేతులసుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకుందామని, తుఫాన్ (అధిక వర్షాలు )గూర్చి వదంతులు నమ్మకుండా అధికారిక నిజాలు ఆచరించాలని కొండయ్య సూచించారు. కార్యక్రమంలో ఏయన్ యం లు రేణుఖ, ఉమ, సిహెచ్ఓ రాజేశ్వరి, డిఇఓ సుధ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థి

మదనపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త



ఆగస్టు నెలలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జరిగిన అండర్14 రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు అన్నమయ జిల్లా మదనపల్లిలోని వశిష్ట స్కూల్లో 8వ తరగతి చదువుతున్న కె రాజ్ రోహన్ రెడ్డి ఉత్తమ ప్రదర్శనగానూ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఈనెల 26 నుంచి మధ్యప్రదేశ్ లోని నారాయణపూర్ జరిగే జాతీయ ఛాంపియన్‌షిప్ ఆంధ్రప్రదేశ్ తరపున జట్టు పాల్గొంటారని జిల్లా అధ్యక్ష కార్యదర్శి దిలీప్‌కుమార్, మురళీధర్ తెలిపారు. రోహన్ తల్లి తండ్రులు మదనపల్లె మండలం అడివిలో పల్లికి చంద్ర మోహన్‌రెడ్డి, చంద్రకళ ఉపాధ్యక్షుడు జాన్ కమలేష్, సంయుక్త కార్యదర్శులు మహేంద్ర నాయక్ , పి ఈ టి అంజనప్ప, మహేంద్ర, అభిలాష్ రోహన్ అభి నందించారు.

## పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

### జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణ కిషోర్

రాజంపేట,అక్టోబర్ 22 ప్రభాతవార్త

నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా, ఆవిష్కరణల ద్వారా స్వంత అవకాశాలను సృష్టించుకునే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కె కృష్ణ కిషోర్ కోరారు. అన్నమాచార్య యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సిఎస్ఇ నాలుగవ సంవత్సరం విద్యార్థుల కోసరఆవిష్కరణ మరియు పారిశ్రామికత దిశగా" గెస్ట్ లెక్చర్ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక జ్ఞానంతో పాటు పారిశ్రామిక దృష్టి కూడా అవసరమన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, పరిశోధనా తపన, పరిశ్రమ స్థాపనపై ఆసక్తిని రేకెత్తించారు.ఎస్‌బిఐ రాజంపేట ప్రధాన జనరల్ మేనేజర్ శ్రీమతి షైఖ్ ఫాతిమా మాట్లాడుతూ స్టార్టప్స్, బ్యాంకింగ్ మద్దతు, ఆర్థిక ప్రణాళిక వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండటం ప్రతి యువ ఇంజినీర్‌కు ఎంతో అవసరం అన్నారు.సాంకేతిక విద్యతో పాటు ఆర్థిక అవగాహన ఉంటేనే స్థిరమైన భవిష్యత్తు సాధ్యమని పేర్కొన్నారు. ఈ గెస్ట్ లెక్చర్ ద్వారా విద్యార్థులు సాంకేతిక ఆవిష్కరణలను వ్యాపార ఆలోచనలుగా మలచే మార్గాలను తెలుసుకున్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో పరిశ్రమాభివృద్ధి పట్ల చైతన్యం కలిగించడంతో పాటు స్వయం ఉపాధి దిశగా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందనీ ఈ కార్యక్రమంలో అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి అన్నారు. విద్యార్థుల్లో ఆవిష్కరణ, పరిశోధన , పారిశ్రామికతను ప్రోత్సహించడం అన్నమాచార్య యూనివర్సిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## స్వగ్రామంలో ప్రజాదర్బార్ మంత్రి



చిన్నమండెం అక్టోబర్ 22 ప్రభాతవార్త:

బుధవారం రోజు మధ్యాహ్నం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సత్కరించారు.

## సమస్య మీది... పరిష్కారం మాది...

### ప్రజాదర్బార్‌లో జగన్మోహన్ రాజు



రాజంపేట,అక్టోబర్ 22 ప్రభాతవార్త

సమస్య మీది... పరిష్కారం మాది...అంటూ,ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్రాజు ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం ఆర్ఎస్ రోడ్ లోని తన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ను నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కారం కోసం జగన్మోహన్రాజును పలువురు బాధితులు కలిసి వినతి పత్రం అందజేశారు. అక్కడికక్కడే కొంతమంది అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి ఆయన పాటుపడ్డారు. సమస్య పరిష్కారం విషయంలో సమయం తీసుకునే సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పార్టీ ఆదేశాల ప్రకారం ప్రజా దర్బార్ వేదికగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజంపేట గ్రామీణ అధ్యక్షులు మేడికొండ రవికుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివ, ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువైద్య కాలేజీలో పోలీసు కళాజాగృతి బృందం నాటక ప్రదర్శన





ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 22, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు బుధవారం ప్రొద్దుటూరు గ్రామీణ పీఎస్ పరిధిలోని ప్రభుత్వ పశువైద్య కాలేజీలో పోలీసు కళా జాగృతి బృందం ఇన్‌ఛార్జి నరసరామ్ వారి బృందం ఆధ్వర్యంలో ఓ యువతా.. మేలుకో పాటల మరియు నాటక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామీణ సీఐ నాగభూషణం మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతల వాటి వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వవెంటనే టోల్ ఫ్రీ నంబరు 1972కి కాల్ చేసి తెలియజేయాలన్నారు. ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ సీఐ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హితవు పలికారు. ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ ట్రాఫిక్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటూ హెల్మెట్ ధరించాలన్నారు. ప్రొద్దుటూరు గ్రామీణ ఎస్సై అరుణ్‌రెడ్డి విద్యార్థులతో యువతా మేలుకో.. మత్తు నుంచి తేరుకో, డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు, మత్తు పదార్థాలకుదూరంగా ఉందాం - భవిష్యత్తును కాపాడుందామని నినాదాలు చేయించారు. కాలేజీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసు కళాజాగృతి బృందం ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో కడప ఫ్యాక్షన్ జోన్ ఎస్సై సుబ్రమణ్యయం, నార్కోటిక్స్ ఏఎస్సై మల్లయ్య, ఈగల్ టీం ఆయూబ్, కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓంకారేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మాస పూజలు

బద్వేలు అర్బన్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :





బద్వేల్ మున్సిపాలిటీ పరిధి తెలుగు గంగా కాలనీలోని సాయి బాబా గుడి ఆవరణలో వెలసియున్న శ్రీ పార్వతి దేవి సమేత శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని బుధవారం కార్తీక మాసం తొలి పాడ్యమి రోజున ఓంకారేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు పసుపుల విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామున నుండే మహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం అష్టోత్తర పూజలు అలాగే అమ్మవారికి కుంకుమార్చన తోపాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామి వారి సేవకులు భక్తులందరికీ ప్రసాదాలు అందజేయడం జరిగింది, కార్తీకమాసం సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తులు అందరూ స్వామివారిని దర్శించుకుని కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తులు చాటుకున్నారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అనుసరించండి



చిట్వేలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:

పలు రకాల సమస్యలతో స్టేషన్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, కేసుల పరిష్కారంలో వేగాన్ని పెంచాలని ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అనుసరించాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ .కునిబిల్లి అన్నారు. బుధవారం చిట్వేలి పోలీస్ స్టేషను ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, రికార్డులను, కేసుల పురోగతి, సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ భవనం పాతది కావడంతో మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అన్ని కేసుల వివరాలను ఎప్పటికప్పుడు సిసీ టీఎన్ఎస్‌లో అప్ లోడ్ చేయాలన్నారు. కేసుల విచారణను వేగవంతం చేసి బాధితులకు సత్వరన్యాయం అందించాలని ఆదేశించారు. పిర్యాదు దారులతోను, సాధారణ ప్రజలతో మర్యాధగా, వినయంగా వ్యవహారించాలని సిబ్బందికి సూసించారు. అనుంపల్లి చెక్ పోస్టు సరిహద్దులో ఉన్నందున నిరంతరంనిఘా ఉంచాలని, అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు. సిబ్బంది సంక్షేమం పై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించి మెరుగైన పనివాతావరణాన్ని కల్పించాలని అధికారులకు సూసించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పి. మనోజ్ రాంనాథ్ హెగ్డే, ఎస్ ఐ.నవీన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ సీఎండిని కలిసిన ఎమ్మెల్సీ

పులివెందుల, అక్టోబర్ 22 ,ప్రభాత వార్త :



ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ దక్షిణ ప్రాంత కార్పొరేషన్ లిమిటెడ్ సీఎండి శివ శంకర్ లోతేటినీ పశ్చిమ రాయల సీమ జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తిరుపతిలోని సిఎండి కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఎండి శివ శంకర్ లోతేటి కి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం విద్యుత్ సమస్య లు, ముఖ్యంగా వ్యవసాయ కనెక్షన్లు, విద్యుత్ మోలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై చర్చించారు. శివ శంకర్ లోతేటి ప్రజలకు మెరుగైన సేవలం దించడానికి, సంస్థ లక్ష్యాలను చేరుకోవడా నికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పరిసరాలను పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత




బద్వేలు, అక్టోబర్ 22, ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం వ్యాదుల భారీ నుండి రక్షణ పొందుదామామని చిన్నకేశ0 పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. పెంచలయ్య అన్నారు.బుధవారం బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, స్పెషల్ క్యాంపు (7 రోజులు)లో భాగంగా మొదటి రోజు చిన్నకేశం పల్లి హైస్కూల్ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాదులనుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎం. దొరస్వామి నాయక్, 50 వాలంటీర్లు, హైస్కూల్ స్కాట్ టీచర్ శివ ప్రసాద్ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో అగస్త్యేశ్వరాలయం పాలకమండలి ఏర్పాటు

ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్22, ప్రభాతవార్త:

పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం పాలకమండలి ఏర్పాటు కు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో పట్టణం నుండి వంగల నారాయణ రెడ్డి, అవ్వారు చిన్న వెంకట రమణ, మడుగు లక్ష్మి దేవి, వి.సుభాషిణి, బి.మాధవి, కట్టమీది జయవర్ధన్ రెడ్డి, పలకట్ శంకర్ కుమార్, సోమా తిరుమలనాథ్, ఉట్టి వెంకట లక్ష్మి, దేవరశెట్టి శివ నాగళ్ల నాగ విక్రాంత్, కేసేపల్లి కాంతమ్మలను ఎన్నుకున్నారు. వీరిలో నుండి ఒకరు పాలకమండలి చైర్మన్ కానున్నారు.

## నూతన పాలకవర్గం ఎన్నిక



బద్వేల్ అర్బన్ ,అక్టోబర్ 22, ప్రభాతవార్త

బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి జే రాధాకృష్ణ, సహాయ ఎన్నికల అధికారి ఎన్ నగేష్ మరియు జిల్లా కార్యవర్గం సమక్షంలో బుధవారం విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఇందులో అధ్యక్షులుగా ఎద్దుల రామసుబ్బారెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా కత్తి బ్రహ్మయ్య, కోశాధికారిగా గంగన్న ,గౌరవ సలహాదారుగా గడి పుల్లంరాజు, ఎస్ ధనుంజయ్ రావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంజికుంట పుల్లయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీగా సింగ సాని రవీంద్రనాథ్, ఉపాధ్యక్షులుగా చెప్పలి వెంకటేశ్వర్లు ,ఆనందరావు, లక్ష్మిరెడ్డి ,ప్రసాద్, రామసుబ్బయ్య ,ఎస్ఎస్ రాణి, రాఘవరెడ్డి , పిచ్చయ్య సంయుక్త కార్యదర్శులుగా చెన్న రాయుడు, వాక రామయ్య, హేమలత, గ్రేసెస్, లక్ష్మి నరసయ్య, తిమ్మయ్య, జమాలుద్దీన్ ఉప కోశాధికారిగా శ్రీరాములు ఈసీ మెంబర్లుగా బాల ఓబులయ్య ,సరస్వతమ్మ, సుబ్బరాయుడు లు ఎన్నికయ్యారు అనంతరం జిల్లా కార్యవర్గాన్ని బద్వేల్ యూనిట్ వారు ఘనంగా సత్కరించారు. గతంలో చేసిన సేవలకు కార్యక్రమాలే కాకుండా మరిన్ని సేవలు కార్యక్రమాలు చేసి ముందుకు వెళ్లాలని కార్యవర్గానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో ఓటు హక్కుపై సమీక్ష సమావేశం



బద్వేల్ అర్బన్ ,అక్టోబర్ 22, ప్రభాతవార్త

కడప జిల్లా బద్వేల్ మండలం పుట్టాయపల్లి గ్రామంలోని సచివాలయంలో బుధవారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ఉపఎన్నికల నమోదు అధికారి ఉదయ భాస్కర్ రాజు హాజరయ్యారు. పుట్టాయపల్లె సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి మాట్లాడుతూ ఆ గ్రామ ప్రజల సూచన మేరకు ఈరోజు ఊరులో దండోరా వేయించి గ్రామసభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, కొంతమంది స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అక్రమ మార్గంలో ఎలాగైనా గెలవాలని రాజకీయ ఉద్దేశంతో కొందరు వారి స్వార్థపరులు కుట్రలు పండుతున్నారన్నారు. ఇందులో భాగంగా ఇక్కడ స్థిర నివాసం లేని మరియు పక్క నియోజకవర్గంలో స్థిర నివాసం ఉండే వారి బంధువుల ఓట్లను చట్టంలోని లొసుగులు ఆధారంగా మా గ్రామ పంచాయతీ జాబితాలో చేర్చి రాజకీయ లబ్ధి పొందాలని ఉన్నారని ఆరోపించారు. గతంలో కూడా 2009లో ఇలానే ప్రయత్నం చేసి ఆ రెండు గ్రామాలలో గొడవలకు కారణమయ్యారనీ, అప్పుడు మా గ్రామస్తులపై బద్వేల్ రూలర్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారని ఇక్కడ స్థిర నివాసం లేని ఇలాంటి వారి అభ్యర్థనను ఆమోదిస్తే గ్రామ పంచాయతీలలో చాలా సమస్యలు నెలకొంటాయని ఉదయ భాస్కర్ రాజు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వారు సమగ్ర విచారణ చేసి నకిలీ ఓటర్లను తొలగించాలని గ్రామంలో శాంతిభద్రతలకు అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పెద్ద పోలిరెడ్డి, బద్వేల్ జడ్పిటిసి చిన్న పోలిరెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ బీరం పెంచల్ రెడ్డి మరియు గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ అండ్ పెన్షన్ల విభాగం అధ్యక్షుడిగా గంగిరెడ్డి

లక్కిరెడ్డిపల్లి : అక్టోబర్ 22 ప్రభాతవార్త



రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల విభాగం అధ్యక్షుడిగా లక్కిరెడ్డిపల్లి మండలం గుడ్లవారిపల్లెకు చెందిన రిటైర్డ్ పంచాయతీ సెక్రటరీ ఎర్రసాని గంగిరెడ్డిని వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు తాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయం నుండి బుధవారం ప్రకటన విడుదలైంది. తనకు ఇంత పెద్ద బాధ్యతను అప్పగిస్తూ తనపై మరింత బాధ్యత పెంచుతూ తనను రాయచోటి నియోజకవర్గం అసెంబ్లీ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల విభాగం అధ్యక్షులుగా నియమించడానికి కృషిచేసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాపత్తిన రెడ్డయ్య, జడ్పిటిసి రమాదేవిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.